## మంచిమాట

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

ఆదివారం, 04 జనవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 57


## గృహ జ్యోతి పథకంపై సభలో
## డిప్యూటీ సీఎం భట్టి క్లారిటీ



**హైదరాబాద్, జనవరి 3:** తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగు తున్నాయి. రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గ ృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్ళు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గ ృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు.పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గ ృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. కొత్త దరఖాస్తులు, మార్పులు చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గ ృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధి చేకూరుతోందని తెలిపారు. గ ృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.వ్యవసాయ రంగంపై.వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్ధరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై.డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లులలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని, విచారణ పూర్తైన తర్వాత పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేల విమర్శలు.ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విమర్శలు చేశారు. తమ నియోజకవర్గాల్లో బిల్లులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని, టెక్నికల్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఇండ్లతో పాటు అదనపు ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరారు.

## కమ్మేసిన
### మంచు దుప్పటి



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. సాధారణంగా చలికాలం ముగింపు దశకు చేరుకుంటున్న సమయంలో ఇలాంటి మార్పులు రావడం అరుదు. శనివారం తెల్లవారుజామున ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ మరియు ఖమ్మం జిల్లాల్లో దట్టమైన పొగమంచు ఆవరించింది. కొద్ది దూరంలో ఉన్న వ్యక్తులు, వస్తువులు కూడా కనిపించనంతగా మంచు కురవడంతో జనజీవనం నెమ్మదించింది. గత రెండు ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా జనవరి మాసంలో ఈ స్థాయిలో పొగమంచు కురవడం ఇదే మొదటిసారి అని వాతావరణ నిపు ణులు చెబుతున్నారు.పొగమంచు ప్రభావం ప్రధానంగా రహదారులపై కనిపిస్తోంది. జాతీ య రహదారులపై ప్రయాణించే వాహన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## తెలంగాణ నుంచే ఇవన్నీ
## నేర్చుకున్నాను

**జగిత్యాల:** జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో గెలుపుఓటములు సహజమని, అయితే పోటీ చేయడం అలవాటు చేసుకోవా ల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ జీవితంలో తనకు పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చిందని, ఈ ప్రాంత ప్రజల సూార్తే తనను ముందుకు నడిపించిందని చెప్పారు.పాలసీ ప్రకారమే పోరాటంఅంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కష్టకాలాల్లో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని అన్నారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని తెలిపారు. వ్యక్తిగతంగా ఎవ్వరూ తనకు శత్రువులు కాదని స్పష్టం చేసిన పవన్ కళ్యాణ్, తమ పోరాటం వ్యక్తులపై కాదని, పాలసీ ప్రకారమే జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే తాము రాజకీయాల్లో పోరాటం చేస్తున్నామని తెలిపారు.జనసైనికులు ముందుండాలిప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందని అన్నారు. చివరగా వంద మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని పేర్కొన్న పవన్ కళ్యాణ్, జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని,ముందున్నలక్ష్యాన్ని సాధించేందుకు అందరూకలిసి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.



## రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు
## మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



**హైదరాబాద్ :** తెలంగాణలో సొంత ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సుదీరంగా సమాధానమిచ్చారు. రాజకీయాలకు అతీతంగా, కేవలం అర్హతే ప్రాతిపదికగా పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. వచ్చే మార్చి-ఏప్రిల్ నెలల్లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ఉంటుందని కీలక ప్రకటన చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో 'పింక్ షర్ట్' వేసుకున్న వారికే ఇళ్లు ఇచ్చే సంస్కృతి ఉండేదని.. కానీ తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇళ్ల పంపిణీ కేవలం కమిషన్ల కోసమే జరిగిందని ఆరోపించారు. కేసీఆర్ దత్తత తీసుకున్న వాసాలమర్రిలో కూడా డబుల్ బెడ్రూం ఇళ్లను తామే పూర్తి చేయాల్సి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న దాదాపు 36 వేల ఇళ్ల కోసం తమ ప్రభుత్వం రూ. 744 కోట్లు కేటాయించిందని తెలిపారు.రాష్ట్రంలో వివిధ దశల్లో ఆగిపోయిన 12 వేల డబుల్ బెడ్రూం ఇళ్లపై ప్రభుత్వం సానుకూల నిర?యం తీసుకోబోతోందని చెప్పారు. కేవలం మొండి గోడలతో మిగిలిపోయిన ఇళ్లను పూర్తి చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కేటాయించే రూ. 5 లక్షల నిధులను అనుసంధానిస్తామని మంత్రి వెల్లడించారు. అలాగే, పట్టణ ప్రాంతాల్లో స్థలాలు లేని పేదల కోసం ప్రభుత్వ స్థలాల్లోనే ఇళ్లను నిర్మించి ఇస్తామని ప్రకటించారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారు ఎదుర్కొంటున్న ఫారెస్ట్ క్లియరెన్స్ సమస్యలను, ఎల్-1, ఎల్-2, ఎల్-3 సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.సింగరేణి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు 76 జీవో ప్రకారం పట్టాల పంపిణీ పెండింగ్‌లో ఉందని, దీనిపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర?యం తీసుకుంటామని పొంగులేటి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికే 12,500 ఇళ్లను మంజూరు చేశామని, చెంచు జాతి వారందరికీ మొదటి విడతలోనే ఇళ్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఉమ్మడి జిల్లాల వారీగా ప్రజాప్రతినిధులు, హౌసింగ్ సెక్రటరీతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలన్నింటినీ కొలిక్కి తెస్తామని వివరించారు.

## అసెంబ్లీలో తేల్చుకుందాం రండి
## బీఆర్ఎస్ నేతలకు సీఎం సవాల్



**హైదరాబాద్, జనవరి 3 :** బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు. (శనివారం) అసెంబ్లీలో 'నీళ్లు – నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి.కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు. ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి.సభకు వచ్చి కేసీఆర్ దగ్గర ఉన్న సమాచారం ప్రభుత్వానికి ఇస్తారనుకున్నామని.. కానీ అసెంబ్లీకి ఎందుకు రావట్లేదో కారణం చెప్పాలని నిలదీశారు. కేసీఆర్ సూచనలు ఇస్తే తీసుకుందామని తాము అనుకున్నామని తెలిపారు. కృష్ణానీటిపై ఒకరోజు, గోదావరి నీటిపై మరో రోజు చర్చ పెట్టాలని అనుకున్నామని చెప్పారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సభకు వచ్చి కేసీఆర్ అనుభవాలు తమతో పంచుకోవాలని తాను పదేపదే ఆయన్ను కోరుతున్నామని అన్నారు. గతంలో మాజీ మంత్రి జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క పోషించిన పాత్ర పోషించాలని తాము కోరామని తెలిపారు. జానారెడ్డి, భట్టిలను ఆనాడు అవమానించినా భరించి సభకు వచ్చి సలహాలు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

## కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం



**ఢిల్లీ, జనవరి3 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచుతున్న దార్శనిక నాయకుడిపై.. ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి, అసభ్యమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి.మోదీపై కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనాన్ని బయట పెట్టాయని విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు. అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురద ృష్టకరమని పేర్కొన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని ఎద్దేవా చేశారు. తాను చేసిన వ్యాఖ్యలకు గానూ.. కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాల ని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ దీనిపై జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అసభ్యక రమైన వ్యాఖ్యలు చేయకుండా,

## తెలంగాణలో అభివృద్ధి జాడేది



**సూర్యాపేట, జనవరి3 :** తెలంగాణలో అభివ ృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. (శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందరరేగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత.సూర్యాపేట జిల్లాలో అభివ ృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివ ృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను ద ృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీవీబీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత.రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అని ఫైర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు.

## ఒక్క నీటి చుక్కనూ వదలం



**హైదరాబాద్, జనవరి 3:** తెలంగాణ అసెంబ్లీలో క ృషా? నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందరరేగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి )మాట్లాడుతూ.. క ృషా? నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. క ృషా? నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు .బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృషా? జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.బీఆర్ఎస్ సమాధానం చెప్పాల్సిందే: మంత్రి శ్రీధర్ఈ చర్చలో మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొని మాట్లాడుతూ.. నదీ జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో క ృషి చేస్తోందని తెలిపారు. ఈ అంశంపై విస్త ృతంగా చర్చించేందుకే సభలో లఘు చర్చను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇలాంటి కీలకమైన అంశంపై బీఆర్ఎస్ సభకు హాజరుకాకపోవడం సరైనది కాదని వ్యాఖ్యానించారు. నదీ జలాల అంశంపై ప్రజలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు.

# వార్తా కథనం శీర్షిక: మైనర్ల చేతిలో 'మృత్యు' వాహనాలు.. వెర్రి వేగంతో ప్రాణాల మీదకు

**- ఉప శీర్షిక: స్కూలు యూనిఫాంలోనే స్టంట్లు. పట్టించుకోని తల్లిదండ్రులు, ట్రాఫిక్ పోలీసులు.**





అమీన్పూర్ జనవరి: 03 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

నేటి కాలంలో బైక్ నడపడం అనేది విద్యార్థులకు ఒక సరదాగా, ఫ్యాషన్‌గా మారిపోయింది. ఇది ఎక్కడో కాదు అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ వెళ్లే రహదారిపై,కనీసం డ్రైవింగ్ లైసెన్స్ పొందే వయసు కూడా లేని పాఠశాల విద్యార్థులు రోడ్ల మీద వాహనాలతో చెలగాటం ఆడుతున్నారు. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కొన్ని దృశ్యాలు చూస్తుంటే, విద్యార్థులు ఎంతటి ప్రమాదకర స్థితిలో ఉన్నారో అర్థమవుతోంది. భయపెడుతున్న వేగం:స్కూలు యూనిఫాంలో ఉన్న విద్యార్థులు, హెల్మెట్ లేకుండా, వెనక ఒకరిని కూర్చోబెట్టుకుని గంటకు 60 నుండి 80 కిలోమీటర్ల వేగంతో స్కూటర్లను నడుపుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ఇతర వాహనాల మధ్య నుండి దూసుకుపోవడం చూస్తుంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బాటసారులు వణికిపోతున్నారు. తల్లిదండ్రుల బాధ్యత ఏది?పిల్లలు అడిగారు కదా అని చేతికి తాళాలు ఇచ్చే తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించాలి. మీరు ఇచ్చేది వాహనం కాదు, వారి మరణ శాసనాన్ని మీరే రాస్తున్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం. ఏదైనా ప్రమాదం జరిగితే పిల్లల భవిష్యత్తు నాశనం అవ్వడమే కాకుండా, తల్లిదండ్రులు జైలు శిక్షను కూడా అనుభవించాల్సి ఉంటుంది. నిపుణుల హెచ్చరిక:"చిన్న వయసులో పిల్లలకు వేగాన్ని నియంత్రించే మానసిక పరిపక్వత ఉండదు. రోడ్డుపై అకస్మాత్తుగా ఏదైనా అడ్డువస్తే బండిని ఎలా ఆపాలో తెలియక కంగారులో ప్రమాదాలకు గురవుతుంటారు" అని ట్రాఫిక్ నిపుణులు హెచ్చరిస్తున్నారుకేవలం జరిమానాలు వేయడం వల్ల ఈ సమస్య పరిష్కారం కాదు. పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లల్లో అవగాహన పెంచాలి. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. రేపటి పౌరులను ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకోవడం మనందరి కర్తవ్యం

# తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ నియామకం.



హైదరాబాద్,జనవరి,3,
మెదక్ టుడే న్యూస్:(స్టేట్ బ్యూరో)

తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ ని రాష్ట్ర అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు అధికారికంగా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ,తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం సిద్ధాంతాలు, ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం తరఫున ముందుండి పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ మాట్లాడుతూ,తనపై ఉంచిన నమ్మకానికి రాష్ట్ర అధ్యక్షుడికి, సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, సభ్యుల ఐక్యత కోసంనిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి జర్నలిస్టులకు అండగా నిలబడతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘానికి చెందిన పలువురు నాయకులు, సభ్యులు పాల్గొని ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ ని అభినందించారు.

# సేవా పథంలో హెూప్ ఫౌండేషన్: విజయవంతంగా 165వ వారపు అన్నదానం

**- పాల్గొన్న అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్ ముధిరాజ్**

**- నిరుపేదల ఆకలి తీర్చడమే లక్ష్యం: చైర్మన్ కొండా విజయ్ కుమార్**





అమీన్‌పూర్: జనవరి 03 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

మానవ సేవయే మాధవ సేవ అనే సంకల్పంతో హెూప్ ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదాన యజ్ఞం మరో మైలురాయిని చేరుకుంది. ప్రతి శనివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా, ఈ వారం 165వ విడత అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.?ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం:

ఈ సేవా కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్ ముధిరాజ్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా నిరుపేదలకు, బాటసారులకు భోజనాన్ని వడ్డించారు?ఈ సందర్భంగా చంద్రకళ గోపాల్ ముధిరాజ్ మాట్లాడుతూ:

"రాజకీయాలకు అతీతంగా, గత 165 వారాలుగా నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సామాన్యమైన విషయం కాదు. కొండా విజయ్ కుమార్ అన్న సేవా దృక్పథం ఎందరికో స్ఫూర్తిదాయకం. ఆకలితో ఉన్న వారికి ఒక పూట భోజనం పెట్టడం కంటే మించిన తృప్తి మరొకటి లేదు. ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని ఆమె కొనియాడారు.?హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ:సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా ఉండాలనే లక్ష్యంతో హెూప్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. శనివారం వచ్చిందంటే ఎంతోమంది పేదలు ఈ అన్నదానం కోసం ఎదురుచూస్తుంటారని, వారి కడుపు నింపడంలోనే తమకు అసలైన సంతోషం ఉందని ఆయన పేర్కొన్నారు. తమ పిలుపు మేరకు వచ్చి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ చంద్రకళ గోపాల్ ముధిరాజ్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు మల్లారెడ్డి, హేమంత్ ముదిరాజ్, హెూప్ ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వల్లూరు గ్రామ ఉప సర్పంచ్ నీ సన్మానించిన నాయి బ్రాహ్మణ( మంగలి) జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు





చేగుంట జనవరి 3 మెదక్ టుడే న్యూస్

నార్సింగ్ మండలం వల్లూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి మియాపురం రేఖ మధు ను నాయి బ్రాహ్మణ ( మంగలి) జిల్లా ఉపాధ్యక్షులు నడిగోప్ప ఆంజనేయులు శాలువాతో సన్మానం చేసినారు. వారు మాట్లాడుతూ వల్లూరు గ్రామ ప్రజలకు మా నాయి బ్రాహ్మణ బిడ్డను వార్డు మెంబర్గా గెలిపించినందుకు ఉపసర్పంచిగా చేసినందుకు సర్పంచికి వార్డు మెంబర్లకి గ్రామ ప్రజలందరి ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట నాయి బ్రాహ్మణ అధ్యక్షులు మధు, ఉపాధ్యక్షులు మహేష్, కోశాధికారి కుమార్, సంఘ సభ్యులు ఎం శ్రీనివాస్, ఎన్ నాగార్జున, ఎన్ హరిబాబు, ఎన్ కృష్ణ, ఎన్ శ్రీకాంత్, ఎం హేమంత్, ఏ ఆంజనేయులు, టీ పాండు, ఎం నరసింహులు, ఇతరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట అన్నదాన కార్యక్రమం

## హంగర్ రిలీఫ్ లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం







చేగుంట జనవరి 3 మెదక్ టుడే న్యూస్

లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో అధ్యక్షులు శంభుని శ్రీనివాస్ సహకారంతో ఈరోజు చేగుంట గ్రామంలో యాచకులకు మరియు పేదవారికి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ అన్నదాన కార్యక్రమంలో 60 మంది పేదలకు భోజనాలు పెట్టడం జరిగింది. క్లబ్ అధ్యక్షులు లయన్ శంభుని శ్రీనివాస్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్స్ 320 డి గవర్నర్ అమర్నాథ్ రావు సూచన మేరకు జనవరి 3 నుండి 11వ తేదీ వరకు హంగర్ రిలీఫ్ వీక్ గా ప్రకటించడం జరిగింది.. దానిలో భాగంగా ఈ యొక్క అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ప్రెసిడెంట్ శ్రీనివాస్ ,సెక్రటరీ పుల బోయిన నాగరాజు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు,శంభుని శ్రీనివాస్ సెక్రటరీ పులబోయిన నాగరాజు జోన్ చైర్పర్సన్ సుఖేందర్ ఫాస్ట్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ సభ్యులు ఆకుల సంజీవ్, వంటరి నరసింహారెడ్డి, గొట్టాల నరేష్,న్యాలపల్లి సతీష్ మొదలగువారు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అండ

**సొంత నిధులతో క్రీడాకారులకు ట్రాక్ సూట్ల పంపిణీ**

**గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే మా లక్ష్యం: ఎమ్మెల్యే**





పటాన్‌చెరు: జనవరి: 03 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దుర్గ్ వేదికగా ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన తెలంగాణ అండర్-14 కబడ్డీ జట్టుకు పటాన్‌చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. శనివారం తన నివాసంలో క్రీడాకారులను కలిసి, వారికి సొంత నిధులతో సమకూర్చిన ట్రాక్ సూట్లను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

?క్రీడాకారులకు స్ఫూర్తినిస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ:గ్రామీణ స్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి, వారిని జాతీయ స్థాయికి చేర్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ కబడ్డీ జట్టు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రానికి మరియు మన ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ఎలాంటి అవసరం ఉన్నా తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్ అధికారులు సిఐ వినాయక్ రెడ్డి, సిఐ రవీందర్ రెడ్డి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.?హర్షం వ్యక్తం చేసిన క్రీడాకారులు:తమకు ఆర్థికంగా తోడ్పాటునందిస్తూ, క్రీడా సామాగ్రిని అందించిన ఎమ్మెల్యే గారికి క్రీడాకారులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రోత్సాహం తమలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని వారు పేర్కొన్నారు

# ఎస్ జి టి యు జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన చేగుంట ఎమ్మార్వో కె శివప్రసాద్,ఎంఈఓ టి నీరజ .




చేగుంట జనవరి 3 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండల కేంద్రంలో మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎస్ జి టి యు 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేసి చేసిన ఎమ్మార్వో శివప్రసాద్ ఎంఈఓ నీరజ వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు పునాది ప్రాథమిక విద్య అని ప్రాథమిక విద్యను అందిస్తూ విద్యావ్యవస్థకి కీలకంగా ఉండి భోదన అందిస్తున్న యస్ జి టి ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లిఖార్జున్, రాజశేఖర్ జిల్లా మరియు మండల నాయకులుసిద్దిరాములు,యాదగిరిరామకృష్ణ, రజని దాస్, సుమలత, మౌనిక, నర్సింలు, కిషన్, శ్రీనివాస్, రామచంద్రం, నాగరాజు, ఎం ర్ సి స్టాఫ్ పాల్గొన్నారు

# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు





మెదక్ జనవరి 3 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

కలెక్టరేట్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .మహిళలకు, ఆడబిడ్డల చదువు కోసం సావిత్రిబాయి పూలే చేసిన విశేష సేవలకు గాను ప్రతి ఏటా జనవరి 03న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారునేటి సమాజంలో ప్రతి సామాన్యుడికి , మహిళలకు చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే ,అన్నారు సమాజ చైతన్యం విద్యా ద్వారా సాధ్యపడుతుందని మహిళలు విద్యను అభ్యసించి మహిళా ఉపాధ్యాయునిలగా అనేక రంగాల్లో చరిత్రపుటల్లో తమదైన స్థానాన్ని సంపాదించుకున్నారని వివరించారు. ఎందరో మహిళా మణులు విద్యా ద్వారా ఉపాధ్యాయులుగా అనేక రంగాలలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారుమహిళల చదువు, వారి అభ్యున్నతి, మహిళా టీచర్లు గురించి, వారు విద్యను అభ్యసించి మరొకరికి విద్యాబోధన చెప్పవచ్చు అని చెప్పిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు.ఎంతోమంది త్యాగధనుల ఫలితమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. సమాజ చైతన్యంలో మహిళ యొక్క భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిపిఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మెదక్ టుడే
ఆదివారం, 04 జనవరి 2026

## ఎస్ జి టి యు జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన చేగుంట ఎమ్మార్వో కె శివప్రసాద్,ఎంఈఓ టి నీరజ .



**చేగుంట జనవరి 3 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలో మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎస్ జి టి యు 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేసి చేసిన ఎమ్మార్వో శివప్రసాద్ ఎంఈఓ నీరజ వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు పునాది ప్రాథమిక విద్య అని ప్రాథమిక విద్యను అందిస్తూ విద్యావ్యవస్థకి కీలకంగా ఉండి భోదన అందిస్తున్న యస్ జి టి ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లిఖార్జున్, రాజశేఖర్ జిల్లా మరియు మండల నాయకులుసిద్దిరాములు,యాదగిరిరామకృష్ణ, రజని దాస్, సుమలత, మౌనిక, నర్సింలు, కిషన్, శ్రీనివాస్, రామచంద్రం, నాగరాజు, ఎం ర్ సి స్టాఫ్ పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**చేగుంట జనవరి 3 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలంలోని రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల లో సావిత్రిబాయి పూలె జయంతి ని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలేసి, ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 195 జయంతి సందర్భంగా భారతీయ సంఘ సంస్కర్తగా, మొదటి ఉపాధ్యాయినిగా అనేక సేవలు అందించిందని,ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది అని వారు అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలందరూ కూడా ఉన్నత స్థాయిలో ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మణ్, చల్లా రామకృష్ణ, సుమతి, రజిని, సుమలత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు



**మెదక్ జనవరి 3 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి ఉత్సవాలను మెదక్ జిల్లా కార్యాలయంలో జరిపారు.. ఈ సందర్భంగా గడ్డం కాశీనాథ్ మాట్లాడుతూ భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త విద్యావేత్త బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 పూణేలో ప్రారంభించి తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా కీర్తి ఎక్కారు. కుల వివక్ష లింగ వివక్షకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయురాలు సప్తశోధక సమాజ స్థాపన తో పాటు " స్త్రీవాదానికి మార్గదర్శకంగా నిలిచి.ప్లేగు వ్యాధి మహమ్మారి సమయంలోసేవ చేసి పిల్లల కోసం వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి స్త్రీవాదానికి మార్గదర్శక నిలిచిన మహోన్నతరాలు సావిత్రిబాయి పూలే వారి ఆశయాలను ఎల్లవేళలా ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు ..ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ నల్లాల విజయ్ సుంకోజి రాజు బక్కవారి శివ బుద్ధి ఆంజనేయులు సతీష్ పటేల్ లోకేష్ మధు వెల్మకన్న రాజేందర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు

## పాలమూరుకు ధోకా..నోరు తెరిస్తే ఝూటా!

**హైదరాబాద్ :** నీళ్లలో నిప్పును రాజేసిందే తెలంగాణ ఉద్యమం. అట్లాంటిది తెలంగాణ గడ్డకు దక్కాల్సిన నీటి హక్కులకు గండి కొట్టి కలుగులో దాక్కుంటామంటే కుదురుతుందా? బాకా ఊదే మీడియా ముందు కృష్ణాజలాల్లో 700 టీఎంసీలు సాధిస్తామంటూ బీరాలు పలికే ప్రభుత్వ పెద్దలు.. చీకట్లో మాత్రం పాలమూరు ప్రాజెక్టుకు 45 టీఎంసీల ద్రోహం చేసి మిన్నకుంటే తెలంగాణ సమాజం ఊరుకుంటుందా? అందునా ఈ ప్రాంత నీటి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసే గులాబీ పార్టీ అంత సులువుగా వదిలిపెడుతుందా? అందుకే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ సర్కార్ కుట్రల్ని ఛేదించారు. చంద్రబాబుతో కుమ్మక్కై కృష్ణాజలాల్లో పాలమూరు గడ్డకు చారిత్రక అన్యాయం చేస్తున్న తీరును ఎండగట్టారు. నిజం నిప్పులాంటిది%ొ% డాక్యుమెంట్ల రూపంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ చీకటి ఒప్పందాన్ని చీల్చుకుంటూ బయటికొస్తూనే ఉన్నది.

జల ద్రోహం బట్టబయలు కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు కంటి మీద కునుకు కరువైంది. ప్రభుత్వ పరిస్థితి తేలు కుట్టిన దొంగలా తయారైంది. అందుకే నోరు తెరిస్తే అబద్ధాలే అన్నట్టుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ వెనక్కి వచ్చినా ఆ సత్యాన్ని తొక్కి పెట్టి ఇప్పుడు కేసీఆర్ హయాంలోనే వాపస్ వచ్చిందంటూ బుకాయిస్తున్నారు. అసలు గత ప్రభుత్వమే 45 టీఎంసీలను రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ ఎప్పుడు వెనక్కి వచ్చింది? వాస్తవానికి గత రెండేండ్లుగా ఈ ప్రాజెక్టుపై కేంద్ర జల సంఘం, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి? పాలమూరు కు ధోకా తలపెట్టిందెవరు? నోరు తెరిస్తే అబద్ధా లు వల్లెవేస్తున్నదెవరు? ఒక్కసారి ఈ

# సోమవారం నిర్వహించే ప్రజావాణి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం తోపాటు మండల స్థాయిలో తాహసిల్దార్ , ఎంపీడీవో కార్యాలయంలో కూడా నిర్వహించడం జరుగుతుంది

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జనవరి 3 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
ప్రజావాణి అంటేనే ప్రజలు నేరుగా అధికారులకు అందుబాటులో ఉండడం ,ప్రజల సమస్యల్ని అధికారులు విన్నవించడం వాటి పరిష్కారాన్ని సూచించడం. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వినూత్న ఆలోచన తో జిల్లా కేంద్రంతో పాటు స్థానిక మండల తహసిల్ ఎంపీడీవో, ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ఈ సోమవారం నుండి ప్రజావాణి పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సోమవారం రోజున కలెక్టర్ స్వయంగా రేగోడు మండల కేంద్రంలో హాజరుకానున్నారు.ప్రజల దూర బారాల్ని తగ్గించడం, ప్రజల సమయాన్ని వృధా చేయకుండా, ప్రయాణ బత్యాలని వృధా చేయకుండా ఉండేందుకు ఒక వినూత్నమైన ఆలోచన చేయడం జరిగిందని దాన్ని ప్రతిష్టపరిచే ందుకు ప్రతి వారం కలెక్టర్ కూడా ఒక్కొక్క మండల కేంద్రంలో పాల్గొంటారని,సోమవారం నుంచి ఆయా మండల కేంద్రాల్లోని ప్రజలందరూ తహసిల్ , ఎంపీడీవో కార్యాలయలలో సమస్యల ఫిర్యాదులను అధికారులకు తెలుపవచ్చున్నారు .అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# తప్పుల తడకగా మున్సిపల్ ఓటరు ముసాయిదా.

**తక్షణమే తప్పులను సరి చేయాలి.**
**బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నం.**
**మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ.మల్లికార్జున్ గౌడ్**

**మెదక్ జనవరి 3 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ పట్టణంలో 32 వార్డుల ఓటరు లిస్టు డ్రాఫ్ట్ చేసి పొందుపర్చిన జాబితలో తీవ్ర తప్పిదాలు ఉన్నాయని వాటిని సవరించాలని బిఆర్ఎస్ పట్టణ నాయకులు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ అన్నారు. శనివారం మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్లు,నాయకులతో కలిసి మెదక్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం ప్రచురించిన ఓటరు ముసాయిదా జాబితలో పూర్తిగా తప్పులు ఉన్నాయని అన్నారు. ఒక వార్డుకు సంబంధించిన ఓటర్లు మరో వార్డులో రావడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో డ్రాఫ్ట్ చేసిన



విధంగా చేయడం లేదని అన్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అధికారులు ఫీల్డ్ లోకి వెళ్ళి 2020 ఏ విధంగా ఉందో డోర్ టు డోర్ , క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి జాబితాను సిద్ధం చేయాలని ఈ సందర్బంగా కమిషనర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కో కన్వీనర్లు గడ్డమీది కృష్ణ గౌడ్, లింగారెడ్డి జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ లు



ఆర్కే.శ్రీనివాస్, మాయ.మల్లేశం,న్యాయవాది జీవన్ రావు,నాయకులు ప్రభు రెడ్డి, మోచి. కిషన్,ఏనుగుల.రాజు, మెడిశెట్టి.శంకర్,గోపాల్,ఫాజిల్, రుక్మ చారి,మెహన్,లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

# మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన సామాజిక విప్లవ కారిణి

**ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన**
**మహనీయురాలు సావిత్రిబాయి పూలే...**
**ఆమె జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా**
**ప్రకటించిన ప్రజాప్రభుత్వం..**
**నీలం మధు ముదిరాజ్**







**పటాన్చెరు జనవరి: 03 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
చిట్కుల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఆయన నివాసంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు.
ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు.
ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

# బోనాల కొండాపూర్ చెరువు నుండి నీటిని విడుదల చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**- చెరువు కుంటలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**
**చెరువు, కుంటలు పల్లె సీమలకు గుండె కాయల్లాంటివని**
**అలాంటి వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని**
**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆందోళన**





**చేగుంట జనవరి 3 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలంలోని బోనాల కొండాపూర్ గ్రామంలోని చెరువు నుండి యాసంగి సాగు కోసం ట్రైబండ్ చేయడంతో తూము నుండి సర్పంచ్ రాజిరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే నీటిని విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా తాంబాలం లెక్క ఉన్న రాష్ట్రం లోని చెరువు కుంటలను లోతు చేసి బాగుచేయడం జరిగిందన్నారు.చెరువు మట్టిని పంట పొలాల్లోకి తరలించడంతో చెరువు, కుంటలు లోతు కావడంతో పాటు పంట పొలాలకు మేలు జరిగిందన్నారు. చెరువు కట్టల మీద నాడు ఈత చెట్లు పెంచడం జరిగిందని, నేడు పట్టించుకోవడం లేదన్నారు. కెసిఆర్ హయాంలో రైతు హితమే ధ్యేయంగా 24గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా, సాగునీటి ప్రాజెక్టు ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.రెండేళ్లయినా కాంగ్రెస్ ప్రభుత్వం కాలువలలో పూడిక మట్టి కూడా తీయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యాసంగి లో పెద్ద ఎత్తున పంట పొలాలు సాగుచేయడం జరుగుతుందని, పంట చేతికి వొచ్చే సమయంలో నీళ్లు అందక ఎండి పోయే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ప్రాజెక్టు కాలువలు బాగుచేసి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. యాసంగి లో ఒక్క ఎకరా ఎండినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.నేటి ప్రభుత్వం చెరువు కుంటలను పట్టించుకోక పోవడంతో పిచ్చి మొక్కలతో నిండి పోయిందని, చేపలు పట్టే వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు.చెరువు, కుంటల తూముల నుండి నీళ్లు లేకేజీ అవుతున్నాయని ప్రభుత్వం వెంటనే చెరువు, కుంటల అభివృద్ధి కి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు బోనాల సర్పంచ్ రాజిరెడ్డి, చేగుంట ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో చిన్నారెడ్డి, చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు డిష్ రాజు, అన్నం రవి, మహమ్మద్ అలీ, శ్రీకాంత్, , గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగినది.

మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
ఆదివారం, 04 జనవరి 2026

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు

**- పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**
**ఘనంగా రామచంద్రపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 75 వసంతాల వేడుకలు**










**రామచంద్రాపురం జనవరి:03 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్య బోధన అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం రామచంద్రాపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠశాల ప్లాటినం జూబ్లీ వేడుకల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరు పట్టణంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సైతం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.. అతి త్వరలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల సైతం ఏర్పాటు కాబోతుందని తెలిపారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి చదువుకున్న పాఠశాలకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. మాదకద్రవ్యాల రహిత సమాజం ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు

# చేగుంట మండల కేంద్రంలోని రైతు ఆగ్రోస్%-%2 కేంద్రంలో యూరియా ఎరువుల నిల్వలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎస్సీ%-%ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కలిసి పరిశీలించారు.

**కేంద్రంలో ఉన్న యూరియా నిల్వల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే,**
**స్టాక్ రిజిస్టర్‌ను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే**





**చేగుంట జనవరి 3 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలోని ఆగ్రోస్ -2 కేంద్రానికి వచ్చి రైతులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి యూరియా లభ్యత, ధరలు, సరఫరాలో ఇబ్బందులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.యూరియా కొరత, కృత్రిమ కొరత సృష్టించడం, బ్లాక్ మార్కెటింగ్ వంటి చర్యలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ప్రశ్నిస్తామని హెచ్చరించారు.అలాగే రైతు ఆగ్రోస్ కేంద్రాల్లో స్టాక్ వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలనీ, పంపిణీలో పారదర్శకత పాటించాలనీ అధికారులకు సూచించారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువుల సరఫరా నిరంతరంగా సాగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో పాటు ఎస్సీ ఎస్టీ కమిషనర్ బక్కి వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి మొదం శ్రీనివాస్, మండల బి ఆర్ ఎస్ పార్టీ నారాయణరెడ్డి, శివ,డిష్ రాజు, గణేష్, షాపు యజమాని శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు

# నందిగామలో ఉత్సాహంగా రహదారి భద్రతా అవగాహన ర్యాలీ






**పటాన్చెరు జనవరి:03 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
గ్రామస్తుల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని నందిగామ గ్రామంలో జెడ్. పి. ఎచ్. ఎస్ నందిగామ పాఠశాల విద్యార్థులు మరియు బి. డి. ఎల్. భానూరు పోలీసులు సంయుక్తంగా భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.పాఠశాల విద్యార్థులు గ్రామంలోని ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ, రహదారి నిబంధనలపై ప్రజలకు చైతన్యం కల్పించారు. పోలీసు అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నినాదాలు చేశారు.విద్యార్థుల నినాదాలు – సందేశాలు:ర్యాలీలో విద్యార్థులు పలు ఆసక్తికరమైన నినాదాలతో ప్రజల దృష్టిని ఆకర్షించారు:
“వేగం వద్దు – ప్రాణం ముద్దు” అంటూ అతివేగం వల్ల కలిగే ప్రమాదాలను హెచ్చరించారు.“హెల్మెట్ ధరించండి – రక్షణ పొందండి” అంటూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని కోరారు.“రహదారి భద్రత – అందరి బాధ్యత” అని పేర్కొంటూ ట్రాఫిక్ నిబంధనల పాటించడం ప్రతి పౌరుడి కనీస ధర్మమని చాటిచెప్పారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే విద్యార్థులకు రహదారి నిబంధనలపై అవగాహన ఉండాలని, అప్పుడే భవిష్యత్తులో ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీఎల్ సీఐ విజయ్ కృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేసిన మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో







**మెదక్ జనవరి 3 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ టీఎన్జీభవన్లో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వరంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీకాంత్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 195వ మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆమె చేసిన సేవలను కొనియాడుతూ విశేష సేవలకు స్మరించుకుంటూ అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని నోముల శ్రీకాంత్ గుర్తు చేశారు అనంతరం మహిళా ఉపాధ్యాయు లందరికీ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం సంఘము శాఖ రాష్ట్ర నాయకుడు మెట్టు గంగారం జిల్లా అధ్యక్షుడు నోముల శ్రీకాంత్ జిల్లా ఉపాధ్యక్షుడు నిరుడు మల్లేశం ముదిరాజ్ గుండు మల్లేశం బెండల రమేష్ హస్త గల బాలరాజు బీసీ సంక్షేమ సంఘం నాయకులు మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు అనంతరం మెదక్ మండల బీసీ సంక్షేమ సంఘం మెదక్ మండల అధ్యక్షులుగా పేరూరు గ్రామానికి చెందిన సాయిలు ను బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మెట్టు గంగారం జిల్లా అధ్యక్షుడు నోము శ్రీకాంత్ ఇతర నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మెదక్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్న నియామక పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సభ్యులు మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రేమబంధం

చూస్తూ ఉండగానే.. ఇంటర్ ఫస్ట్ ఇయర్ గడిచి పోయింది. 1976 మార్చిలో పరీక్షలు




అయిపోయాయి. ఆఖరి పరీక్ష రోజు అందరం కూర్చుని ఏదో మాట్లాడుతూ ఉండగా, శేషగిరిరావు చిన్నాయన సరదాగా.. ‘ఈ రోజు రమ మనందర్నీ సినిమాకు తీస్కపోతది’ అన్నాడు. ఆ చిన్నాన్నతో నాకు అంత చనువు లేదు. పైగా తనను చూస్తే ఎందుకో కొంచెం భయం వేసేది కూడా. చిన్నాన్న అచ్చు హీరో కృష్ణలా ఉండేవాడు. ప్రమీల చిన్నమ్మనేమో హీరోయిన్ కృష్ణకుమారిలా ఉండేది. నాకు తనతో చనువు ఎక్కువ. చిన్నమ్మ వాళ్లది నల్లగొండ. తనూ, నేనూ ఒకేసారి హైదరాబాద్‌కు, ఆ ఇంటికి వచ్చాం. తను కొత్తకోడలిగా, నేను విద్యార్థిగా. ఇద్దరికీ నాయనమ్మ అంటే భయం. ప్రమీల చిన్నమ్మ ఫ్రీగా ఉంటుంది. అయితే చిన్నాన్న, చిన్నమ్మ కొత్త జంట గనుక వాళ్లిద్దరే ఎటైనా బయటికి గానీ, సినిమాలకి గానీ వెళ్లేవారు. నేను అప్పుడప్పుడూ రంగారావు చిన్నాన్న, గోపిక చిన్నమ్మ వాళ్లతో బయటికి, వాళ్లు తీసుకెళ్తే సినిమాలకూ వెళ్లేదాన్ని. అది కూడా తక్కువే. గోపిక చిన్నమ్మ వాళ్లక్కయ్య మలక్‌పేటలో ఉండేవాళ్లు. తను రెండు రోజులు సెలవులున్నప్పుడు ఎప్పుడైనా అక్కడికి వెళ్తే.. వాళ్లతో కలిసి సినిమా చూసి వచ్చేది. ఒక్కోసారి పొద్దున వెళ్లి సాయంత్రం వచ్చేట్టుగా ఉంటే నన్ను తీసుకెళ్లేది.

ఇంతకూ చిన్నాన్న అలా సినిమాకు తీసుకెళ్లమని నన్ను అడిగేసరికి నా గుండెల్లో రాయి పడింది. ఆ మర్నాడే నేను మా ఊరికి వెళ్దామనుకున్నాను. నా దగ్గర ఖర్చుపెట్టకుండా దాచుకున్నది కొంత డబ్బే ఉంది. అందరికీ టికెట్లు అంటే ఎంత అవుతుందో ఏమో! ఇటు చూస్తే ఎప్పుడూ అడగని చిన్నాన్న అడుగుతున్నాడు.. ఏం చేసేది!? “అయ్యో! మేము ఉండట్లేదు. ఇవాళ మలక్‌పేటకు పోతున్నాం నేనూ, పిల్లలూ!” అన్నది గోపిక చిన్నమ్మ. “మా అన్నయ్య ఒస్తనన్నడు కొలనుపాక నుంచి, నేను కూడ రాను. అయినా ఆడపిల్ల.. అది తీస్కపోవుడేంది? మీరే దానికి చూపియ్యాలె గాని!” అన్నది నాయనమ్మ. “దానికేం తక్వ? అన్నయ్య, ఒదినెలకు గావురాల బిడ్డ! వాండ్ల నాన దానికి మస్తు పైసలిస్తడు!” అన్నాడు చిన్నాన్న నవ్వుతూ. మొత్తానికి నేనూ, శేషగిరి చిన్నాన్న, ప్రమీల చిన్నమ్మ కలిసి నారాయణగూడలోనే వెంకటేశ థియేటర్ వాళ్లే పక్కనే కొత్తగా కట్టిన శ్రీనివాస థియేటర్‌లో ‘ప్రేమబంధం’ సినిమాకు వెళ్లాం. టిక్కెట్లు ముప్పై రూపాయలైతే క్యూలో నిలబడి నేనే కొన్నాను.

సినిమా కథ, పాటలు బాగున్నాయి. జంధ్యాల కామెడీ డైలాగ్స్ మరీ బాగున్నాయి. శోభన్ బాబు, వాణిశ్రీ హీరోహీరోయిన్లు. అప్పుడే కొత్తగా వస్తున్న జయప్రద.. వాణిశ్రీ చెల్లెలుగా వేసింది. ఆమె పక్కన నెగటివ్ క్యారెక్టర్ దేవదాస్ కనకాల వేశాడు. కె.విశ్వనాథ్ దర్శకుడు. జయప్రదను చూసి ప్రమీల చిన్నమ్మ.. “అబ్బ! ఎంత అందంగ ఉన్నదో! ఈమె తొందరగ టాప్ హీరోయిన్ అయితది” అన్నది. నిజంగా జయప్రద చాలా అందంగా ఉంది. ఆ సంవత్సరమే ఆమె బాపు గారి ‘సీతా కళ్యాణం’, కె.విశ్వనాథ్ ‘సిరిసిరి మువ్వ’, కె.బాలచందర్ ‘అంతులేని కథ’.. అలా మూడు మంచి సినిమాల్లో నటించింది. మొత్తానికి కొత్త ఏసీ థియేటర్‌లో, కొత్త సీట్లలో, కొత్త జంటతో, పద్నాలుగేళ్ల వయసులో కొంచెం బిడియపడుతూ (వాళ్లిద్దరి మధ్యా నేనెందుకు అని) చూసిన సినిమాగా.. ‘ప్రేమ బంధం’ గుర్తుండి పోయింది. రంగారావు చిన్నాన్న, గోపిక చిన్నమ్మతో అలా ఎప్పుడూ మొహమాటంగా అనిపించలేదు.

సినిమాలు ఎప్పుడైనా ఒకటీ అరా చూడటమే తప్పా.. మేము సినిమాబోతులం కాము. మా ఊరు పల్లె, పట్నం కాకుండా మధ్యతరగతి ఊరు. ఆ ఊరంతటికీ ఒకటే సిన్మా టాకీసు. అందులోకి ఏదొస్తే అదే సినిమా గనుక మాకంటూ పెద్దగా ఎంపిక ఏదీ ఉండేది కాదు. ఆ థియేటర్‌లో గోడలకు బల్లులూ, సీట్లల్లో నల్లులూ, ఆవరణలో కుక్కపిల్లలూ, అప్పుడప్పుడూ పిల్లులూ ఉండేవి. ఇక దోమలూ, చీమలూ మామూలే. ఇవికాక గోడలకు పాన్ ఉమ్ముళ్ల మరకలూ, హాల్‌లో సిగరెట్, బీడీల ధూళిమేఘాల పొగలూ తప్పనిసరి. అయితే, ఇవేవీ మా సంతోషాన్ని తగ్గించేవి కావు. ఇన్ని బఠానీలో, పల్లీలో కొనుక్కున్నామా, కూచుని సినిమా చూశామా.. అంతే! మా దగ్గరికి వచ్చే సినిమాలన్నీ సెకండ రన్ వే! ఒక్కో సినిమా పది పదిహేను రోజులు నడిచేది. చాలాసార్లు మరీ పాత తెలుపు–నలుపు సినిమాలు వచ్చేవి. ఎన్టీయార్, ఏయన్నార్ హిట్ సినిమాలన్నీ అక్కడే చూసాము.

సినిమా మారగానే ప్రతి సినిమాకు వెళ్లాలని మేమేం కంకణం కట్టుకునేవాళ్లం కాదు. ఏడాదికి నాలుగైదు సిన్మాలు చూసేవాళ్లం అనుకుంటా. అసలు మేమే సినిమాకు వెళ్తామని ఇంట్లో అడిగేవాళ్లమే కాదు. పెద్ద నిర్బంధం కూడా ఉండేది కాదు గానీ, మా వెంట ఎవరెవరు వస్తున్నారనీ, సినిమా పేరేంటనే విషయాలు తప్పనిసరిగా అడిగేవారు. ‘మంచి మనుషులు’, ‘మంచి మనసులు’ లాంటి పేరులో మంచి ఉన్న సినిమాలో.. మా నానమ్మ వస్తానంటే భక్తి సినిమాలో.. అవీ కాకపోతే బాలనాగమ్మ, భట్టి విక్రమార్క వంటి ఫాంటసీలో.. బొబ్బిలి యుద్ధం, మహామంత్రి తిమ్మరుసు వంటి చారిత్రాత్మక సినిమాలో అయితే “సరే, పోండి!” అనేవాడు నాన్న. ‘ప్రేమ’ అనే పేరుంటే చాలు.. “ఊరికే ఏం సిన్మాలు? చదువుకోక!” అనేది అమ్మ. ‘ముత్యాల ముగ్గు’, ‘కార్తీక దీపం’ లాంటివి ఈజీగా పాసై పోయేవి.

‘మన్మథ లీల’, ‘అమర ప్రేమ’, ‘లైలా మజ్ను’ ఇట్లాంటి పేర్లు ఉన్నాయంటే ఇంక అంతే సంగతులు! ఆ సినిమాలకు వద్దనేవారు. నిజానికి ముందు చెప్పిన సిన్మాల్లో కూడా ప్రేమ సన్నివేశాలు ఉండేవి. కానీ, కొన్నిటి పేరును చూసే నిర్ణయించేవారు. ఇక శోభన్ బాబు సినిమాల్లో ప్రేమ కాస్త అతిగా, కొన్నిసార్లు ఎబ్బెట్టుగా కూడా ఉండేది. అప్పట్లో దూర దూరంగా ఉండి ప్రేమించుకోవడమో, హీరోహీరోయిన్ల ముఖాలు దగ్గరగా రాగానే ఓ పెద్ద పొద్దుతిరుగుడు పువ్వును కెమెరాకు అడ్డంగా చూపించడమో, గాలికి ఊగుతున్న రెండు జంట పువ్వులను చూపించడమో జరిగేది. ‘ఓహో! మేరా దిల్ జాయే’ పాట టంగ్ ట్విస్టర్‌లా ఉండి.. నేను ఊరికే హమ్ చేస్తూ ఉండేదాన్ని.

సినిమా మారగానే ప్రతి సినిమాకు వెళ్లాలని మేమేం కంకణం కట్టుకునేవాళ్లం కాదు. ఏడాదికి నాలుగైదు సిన్మాలు చూసేవాళ్లం అనుకుంటా. అసలు మేమే సినిమాకు వెళ్తామని ఇంట్లో అడిగేవాళ్లమే కాదు. పెద్ద నిర్బంధం కూడా ఉండేది కాదు గానీ, మా వెంట ఎవరెవరు వస్తున్నారనీ, సినిమా పేరేంటనే విషయాలు తప్పనిసరిగా అడిగేవారు. ‘మంచి మనుషులు’, ‘మంచి మనసులు’ లాంటి పేరులో మంచి ఉన్న సినిమాలో.. మా నానమ్మ వస్తానంటే భక్తి సినిమాలో.. అవీ కాకపోతే బాలనాగమ్మ, భట్టి విక్రమార్క వంటి ఫాంటసీలో.. బొబ్బిలి యుద్ధం, మహామంత్రి తిమ్మరుసు వంటి చారిత్రాత్మక సినిమాలో అయితే “సరే, పోండి!” అనేవాడు నాన్న. ‘ప్రేమ’ అనే పేరుంటే చాలు.. “ఊరికే ఏం సిన్మాలు? చదువుకోక!” అనేది అమ్మ. ‘ముత్యాల ముగ్గు’, ‘కార్తీక దీపం’ లాంటివి ఈజీగా పాసై పోయేవి.

‘మన్మథ లీల’, ‘అమర ప్రేమ’, ‘లైలా మజ్ను’ ఇట్లాంటి పేర్లు ఉన్నాయంటే ఇంక అంతే సంగతులు! ఆ సినిమాలకు వద్దనేవారు. నిజానికి ముందు చెప్పిన సిన్మాల్లో కూడా ప్రేమ సన్నివేశాలు ఉండేవి. కానీ, కొన్నిటి పేరును చూసే నిర్ణయించేవారు. ఇక శోభన్ బాబు సినిమాల్లో ప్రేమ కాస్త అతిగా, కొన్నిసార్లు ఎబ్బెట్టుగా కూడా ఉండేది. అప్పట్లో దూర దూరంగా ఉండి ప్రేమించుకోవడమో, హీరోహీరోయిన్ల ముఖాలు దగ్గరగా రాగానే ఓ పెద్ద పొద్దుతిరుగుడు పువ్వును కెమెరాకు అడ్డంగా చూపించడమో, గాలికి ఊగుతున్న రెండు జంట పువ్వులను చూపించడమో జరిగేది. ‘ఓహో! వీళ్లు ప్రేమించుకుంటున్నారు కాబోలు!’ అనుకునేవాళ్లు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..